



# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను


తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది.
రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 224 | ఫిబ్రవరి 28 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# న్యాయవ్యవస్థ పెత్తందారీ ప్రతాపం:

# నిజం చెబితే కోర్టు ధిక్కారమా?



**మన దునియా,న్యూఢిల్లీ:ఫిబ్రవరి 27**

ఒక సమాజంలో ప్రజాస్వామ్యం ఏ స్థితిలో ఉందో తెలుసుకోవాలంటే, ఆ సమాజంలోని అత్యున్నత సంస్థలు తమను తాము విమర్శించుకోగలవా లేదా ఆ విమర్శను చూసి బెంబేలెత్తిపోతాయా అన్నది గమనిస్తే సరిపోతుంది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తకం విషయంలో ఇచ్చిన తాజా ఆదేశాలు చూస్తుంటే- మన న్యాయవ్యవస్థకు వాస్తవమంటే ఎంత భయమో, ఆత్మవిమర్శ అంటే ఎంత అభద్రతా భావమో అర్థమవుతుంది.ఆ పాఠ్యపుస్తకంలో "న్యాయవ్యవస్థలో అవినీతి" గురించిన ప్రస్తావన ఉందనీ, పెండింగ్లో ఉన్న కేసుల గురించి గణాంకాలు ఉన్నాయనీ- అది న్యాయమూర్తుల గౌరవానికి భంగం కలిగిస్తుందనీ కోర్టు ఆగ్రహించింది.కేవలం ఆగ్రహించడమే కాదు, ఆ పుస్తకాలన్నింటినీ సీజ్ చేయాలని; సాఫ్ట్ కాపీలను ఇంటర్నెట్ నుంచి తొలగించాలని; ప్రస్తుత పుస్తకం ఆధారంగా పిల్లలకు పాఠాలు చెప్పకూడదని హుకుం జారీ చేసింది.పైగా, ఇది న్యాయవ్యవస్థపై జరిగిన "తుపాకీ కాల్పుల"వంటిదని, దీనివల్ల న్యాయవ్యవస్థ "రక్తమోడుతోందని" ప్రధాన న్యాయమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.వినడానికి ఇవి చాలా ఉద్వేగభరితమైన మాటలే కావచ్చు, కానీ నిశితంగా పరిశీలిస్తే- ఇది

(మిగతా 2వ పేజీలో..)









## కడిగిన ముత్యం కవిత

తీవ్ర భావోద్వేగానికి లోనైన కవిత

లిక్కర్ రాణి అని అవమానించారు

బిఆర్ఎస్ ఓటమికి నేనే కారణం అన్న కేటీఆర్

కెసిఆర్ కేటీఆర్ పార్టీ శ్రేణులు ఎవరు నా కోసం ప్రెస్ మీట్ పెట్టలేదు

**మన దునియా,న్యూఢిల్లీ:ఫిబ్రవరి 27**



కవిత పై సిబిఐ నమోదు చేసిన అభియోగాలు అన్నింటినీ కోర్టు కొట్టి వేయడంతో తెలంగాణ జాగృతి శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఇదే సమయంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కోర్టు తీర్పు వెలువరించిన అనంతరం తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజం గెలిచిందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ నుంచి నేను కడిగిన ముత్యంలా బయటకు వచ్చానన్నారు.

కవిత రాజకీయానికి నో బ్రేక్.. లిక్కర్ కేసులో క్లీన్ చిట్ తో సంతోషంలో జాగృతి నేతలు

(మిగతా 2వ పేజీలో..)

## ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువ ఉన్నాయ్!

వారి జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా ఉన్నాయి.. తగ్గించండి

ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీసేయాలి

రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ నివేదిక




## కోల్‌కతాలో భూకంపం.. బయటకు పరుగు తీసిన ప్రజలు

రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం

ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలల నుంచి బయటకు పరుగు

ఇంట్లోని ఫ్యాన్, సోఫా కదలడం చూశామన్న నగరవాసి



5

## హీరో విజయ్‌కి భారీ షాక్... విడాకులకు దరఖాస్తు చేసిన భార్య సంగీత

నటుడు విజయ్‌కి విడాకుల నోటీసులు జారీ చేసిన ఫ్యామిలీ కోర్టు

భర్తపై నమ్మకద్రోహం ఆరోపణలతో పిటిషన్ దాఖలు చేసిన సంగీత

మరో నటితో విజయ్‌కి సంబంధం ఉందంటూ సంగీత ఆరోపణ

విజయ్ రాజకీయ ప్రవేశం తర్వాత తెరపైకి వచ్చిన విడాకుల వ్యవహారం



2

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# కడిగిన ముత్యం కవిత

(మొదటి పేజీ తరువాయి)

" కవిత రాజకీయానికి నో బ్రేక్.. లిక్కర్ కేసులో క్లీన్ చిట్ తో సంతోషంలో జాగృతి నేతలు "

**మూడేళ్ళు మాటలు పడ్డాను, ట్రోల్స్ భరించాను**

నా తల్లిదండ్రులు, అత్తమామలు తనకు అండగా నిలిచారని పేర్కొన్నారు. నాడు కేసీఆర్ ను, టిఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయడం కోసం పెట్టారని కవిత వ్యాఖ్యలు చేశారు. తనను మూడు సంవత్సరాల పాటు నానా మాటలు అన్నారని, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారని కవిత పేర్కొన్నారు. తన కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించామని. కవిత అన్నారు.

**కోర్టు తీర్పు రాకుండానే అనుచిత వ్యాఖ్యలు**

విపక్షాలను వేధించడానికి దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని వెల్లడించారు. కోర్టు తీర్పు రాకుండానే కొందరు తన పైన అనుచితమైన వ్యాఖ్యలు చేశారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైందని కవిత వెల్లడించారు. ఇప్పుడు అందరికీ ఆ కేసులో ఏం జరిగిందో క్లారిటీ వచ్చిందన్నారు.

**తనకు అండగా ఉన్నవారిని మరచిపోను**

తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన కవిత, కోర్టు కేసు సమయంలో తనతో అండగా ఉన్న వారిని మరచిపోను అని పేర్కొన్నారు. తన కేసు వల్లే కేసీఆర్ ప్రభుత్వం పడిపోయిందని కేటీఆర్ ట్వీట్ చేశారని ఇప్పుడు ఏం సమాధానం చెబుతారో చెప్పాలని ఘాటుగా స్పందించారు. తన అరెస్టుపై కేసీఆర్ మొదలు కేటీఆర్ హరీష్ రావు ఇంకా అనేక మంది పెద్దలు ఎలాంటి ప్రెస్ మీట్ పెట్టి ఖండించలేదని గుర్తు చేశారు. అందుకే వారికి ఈ గతి పట్టిందని అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత సత్యమేవ జయతే అని ఎక్స్ లో కవిత పోస్ట్ చేశారు. కవిత ఈ కేసు నుండి బయటపడడం ప్రత్యర్థి పార్టీల నాయకులకు చెంప పెట్టు అని కవిత అనుచరులు చెప్తున్నారు..

# ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువ ఉన్నాయ్!

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 27**

ప్రభుత్వ టీచర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జీతాలు మార్కెట్ ప్రమాణాల కంటే ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి క్రమబద్ధీకరించాలని రేవంత్ రెడ్డికి నివేదిక అందజేసిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి వారికి పెరుగుతున్న జీతాలు, అలవెన్సులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారంగా మారాయని, దీంతో విద్యారంగం బలోపేతం చేయడం కష్టంగా మారుతుందని నివేదిక టీచర్ల జీతాలు తగ్గించడం ద్వారా మిగిలిన నిధులతో స్కూళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించవచ్చని నివేదికలో పేర్కొన్న విద్యా కమిషన్ ప్రైవేట్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా తీయాలని రేవంత్ రెడ్డికి విద్యా కమిషన్ సిఫార్సు

# హీరో విజయ్‌కి భారీ షాక్... విడాకులకు దరఖాస్తు చేసిన భార్య సంగీత

తమిళ సూపర్‌స్టార్, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ (టీవీకే) అధినేత దళపతి విజయ్‌కి వ్యక్తిగత జీవితంలో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. 25 ఏళ్ల తమ వైవాహిక బంధానికి ముగింపు పలకాలని కోరుతూ ఆయన భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు. భర్త విజయ్ తనకు నమ్మకద్రోహం చేశారని ఆరోపిస్తూ ఆమె ఈ పిటిషన్ దాఖలు చేయడం తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో సంచలనం రేపుతోంది. సంగీత దాఖలు చేసిన పిటిషన్‌ను చెంగల్‌పట్టు ఫ్యామిలీ కోర్టు విచారణకు స్వీకరించింది. భర్త విజయ్‌కు ఓ నటితో వివాహేతర సంబంధం ఉందని, 2021లో ఈ విషయం తాను గుర్తించినట్లు ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో, ఏప్రిల్ 20వ తేదీన వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని విజయ్‌కి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. 1999 ఆగస్టులో విజయ్, సంగీత వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే, గత కొంతకాలంగా వీరిద్దరూ విడివిడిగా ఉంటున్నారని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా విజయ్ రాజకీయ పార్టీని ప్రకటించిన తర్వాత జరిగిన కార్యక్రమాల్లో సంగీత కనిపించకపోవడంతో ఈ పుకార్లకు మరింత బలం చేకూరింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం... వివాహేతర సంబంధంపై నిలదీయగా, దానికి ముగింపు పలుకుతానని విజయ్ హామీ ఇచ్చినా నిలబెట్టుకోలేదని సంగీత ఆరోపించారు. ఇటీవల తమిళనాడు బీజేపీ నేత నయనార్ నాగేంద్రన్ సైతం.. విజయ్, నటి త్రిషతో బంధం నుంచి బయటకు వస్తేనే రాజకీయాలు అర్థమవుతాయని వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, ఈ విడాకుల వ్యవహారంపై విజయ్ లేదా ఆయన ప్రతినిధుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



# గోమాతను రక్షించడం కేవలం బాధ్యత కాదు అది సనాతన ధర్మానికి ఇచ్చే ప్రాణ ప్రతిజ్ఞ

**ధర్మంపై దాడి చేసే వారిని చట్టం ముందు నిలబెట్టడం మా కర్తవ్యం గోమాత రక్షణలో రాజీ అనే మాటే లేదు.**

**గోమాతను కాపాడటం అంటే మన సంస్కృతిని, మన ఆత్మగౌరవాన్ని కాపాడటం ఇది ప్రతి హిందువుకు పవిత్రమైన ధర్మం.**


**అక్రమ గోవుల రవాణా చేసే వారెవరైనా సరే ధర్మశక్తి ముందు తలవంచక తప్పదు.**

**ధర్మ రక్షకులపై అక్రమ కేసులా?**

**గోమాత అక్రమ రవాణాను అడ్డుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి**



**మన దునియా,ఆంధ్రప్రదేశ్ తుని: ఫిబ్రవరి 27**



ఏనుగు సుదర్శన్ రెడ్డి మరోసారి గోరక్షణలో తన అచంచల నిబద్ధతను చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని తుని నుండి హైదరాబాద్ కు బొలెరో వాహనంలో అక్రమంగా 12 చిన్న ఆవులను తరలిస్తున్న వాహనాన్ని గోరక్షక్ దళ్ సభ్యులు మరియు పోలీసుల సహకారంతో అడ్డుకొని, అందులో ఉన్న 12 గోవులను సురక్షితంగా రక్షించారు. గోరక్షకుల సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఏనుగు సుదర్శన్ రెడ్డి, గోమాతలను అక్రమంగా తరలించడం హిందూ సంప్రదాయాలపై నేరుగా దాడి చేసినట్టేనని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా, గోరక్షణ కోసం పనిచేస్తున్న దేశభక్తులపై అక్రమ కేసులు నమోదు చేయడం, వారిని అనవసరంగా పోలీస్ స్టేషన్‌లకు తరలించడం వంటి చర్యలపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మం కోసం, దేశం కోసం పనిచేస్తున్న వారిని వేధించడం అనేది సరైన పద్ధతి కాదని, అక్రమ గోవుల రవాణాను అరికట్టడంపై దృష్టి పెట్టాలని పోలీస్ శాఖను కోరారు. రంజాన్ నెల ప్రారంభమైన నేపథ్యంలో అక్రమ గోవుల రవాణా జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొంటూ, రాష్ట్రవ్యాప్తంగా చెక్‌పోస్టులు, హైవేల వద్ద కఠిన తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు స్పందిస్తూ, గోమాతలను రక్షించడంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి గారు చూపిన ధైర్యం, ధర్మనిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. ధర్మ రక్షణ కోసం ఆయన చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.



## న్యాయవ్యవస్థ పెత్తందారీ ప్రతాపం:

# నిజం చెబితే కోర్టు ధిక్కారమా?

(మొదటి పేజీ తరువాయి)

ఒక రాజ్యాంగబద్ధమైన సంస్థ ప్రదర్శించాల్సిన పరిణతి కాదు.ఒక ఫ్యూడల్ భూస్వామి తన ఆధిపత్యాన్ని ప్రశ్నించిన కూలీపై చూపించే అసహనంలా ఉంది.

మొదటి ప్రశ్న– ఆ పాఠంలో రాసినది అసత్యమా?

భారత న్యాయవ్యవస్థలో అవినీతి లేదని, సంవత్సరాల తరబడి కేసులు పెండింగ్లో ఉండవని, సామాన్యుడికి న్యాయం అందడం ఆలస్యం కావడం లేదని ఏ న్యాయమూర్తి అయినా గుండె మీద చేయి వేసుకుని చెప్పగలరా?"న్యాయం ఆలస్యం కావడం అంటే న్యాయం నిరాకరించడమే" అన్నది న్యాయశాస్త్రంలో ఉన్న మౌలిక సూత్రం.

అది పాఠ్యపుస్తకంలో ఉంటే తప్పేంటి?

కోర్టుల చుట్టూ ఏళ్ల తరబడి చెప్పులు అరిగేలా తిరుగుతున్న తల్లిదండ్రులను చూస్తున్న పిల్లలకు, పాఠ్యపుస్తకంలో "మన కోర్టులు చాలా గొప్పవి, సత్వర న్యాయం అందిస్తాయి" అని రాసి ఉంటే అది వాస్తవానికి దగ్గరగా ఉంటుందా లేక భ్రమలు కల్పించినట్టు అవుతుందా?నిజం చెప్పడం "వ్యవస్థాగత కుట్ర" ఎలా అవుతుంది? న్యాయవ్యవస్థలో అవినీతి ఉందని గతంలో ఎందరో మాజీ న్యాయమూర్తులే(జస్టిస్ భరంచా, జస్టిస్ మార్కండేయ ఖట్జూ వంటివారు)బహిరంగంగా అన్నారు.ప్రశాంత్ భూషణ్ వంటి సీనియర్ న్యాయవాదులు కోర్టు ధిక్కార కేసులను ఎదుర్కొని మరీ ఈ విషయాన్ని రుజువులతో సహా చర్చకు పెట్టారు.ఇప్పుడు 8వ తరగతి పిల్లలకు ఈ చేదు నిజాన్ని తెలియనివ్వకూడదనుకోవడం వెనుక ఉన్న ఉద్దేశం ఒక్కటే "రాజ్య వ్యవస్థలు పవిత్రమైనవి, వాటిని ప్రశ్నించకూడదు, కేవలం ఆరాధించాలి" అనే ఒక విధేయత కలిగిన పౌర సమాజాన్ని తయారు చేయడం.ఇది విద్యావిధానాన్ని కాషాయీకరించడం కంటే ప్రమాదకరమైనది; ఇది విద్యావిధానాన్ని "స్టెరిలైజ్" చేయడం. అంటే, వ్యవస్థలోని లోపాలను గుర్తించే శక్తిని విద్యార్థి దశలోనే చంపేయడం

ఇదొక అపవిత్ర కలయిక

ఇక్కడ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందన మరింత ఆందోళనకరం."నేను స్వయంగా ఆ పాఠాన్ని వెట్ చేస్తాను" అని ఆయన అనడం కార్యనిర్వాహక వర్గం, న్యాయవ్యవస్థ మధ్య ఉండాల్సిన "అధికార విభజన" అనే సిద్ధాంతం ఎలా నీరుగారిపోయిందో చెప్పకనే చెబుతోంది.ప్రభుత్వం చెప్పినట్టు కోర్టు నడుచుకోవడం, కోర్టుకు కోపం రాకుండా ప్రభుత్వం పాఠాలు రాయడం–ఇదొక అపవిత్ర కలయిక.కపిల్ సిబల్ వంటి సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ పెద్దలు కూడా కోర్టు చర్యను సమర్థించడం చూస్తుంటే న్యాయవాద వృత్తిలోని "ఎలైట్" వర్గం తమ కుల, వర్గ ప్రయోజనాలను కాపాడుకోవడానికి భావ ప్రకటనా స్వేచ్ఛను ఎంత సులభంగా తాకట్టు పెడుతుందో అర్థమవుతుంది."హెడ్స్ మస్ట్ రోల్" (తలలు తప్పక రోల్ చేయాలి తలలు తెగాల్సిందే) అని ప్రధాన న్యాయమూర్తి అనడం, ఎన్సీఈఆర్టీ డైరెక్టర్‌పై క్రిమినల్ కంటెంప్ట్ ప్రయోగిస్తామనడం– ఒక భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది.సుప్రీంకోర్టుకు ఉన్న "ధిక్కార అధికారం" అనేది న్యాయమూర్తుల వ్యక్తిగత అహంకారాన్ని కాపాడడానికి ఇచ్చిన ఆయుధం కాదు. అది న్యాయస్థానపు తీర్పులను అమలు చేయడానికి ఇచ్చిన అధికారం.కానీ దాన్ని విమర్శలను అణచివేయడానికి, పుస్తకాలను బ్యాన్ చేయడానికి వాడడం ప్రజాస్వామ్యానికే మచ్చ. పుస్తకాలను సీజ్ చేయమని పోలీసులకు, అధికారులకు తెలియజేయడం ద్వారా కోర్టు ఏం సాధించాలనుకుంటోంది?

చీకటియుగ ఆరంభం..!

భౌతికంగా పుస్తకాలను మాయం చేయవచ్చు, కానీ ప్రజల అనుభవంలో ఉన్న న్యాయవ్యవస్థ డొల్లతన్నాని మాయం చేయగలరా?ఒక రైతు తన భూమిని కాపాడుకోవడానికి సివిల్ కోర్టులో వేసిన దావా తీర్పు రావడానికి ఇరవై ఏళ్లు పడుతుంటే, ఆ రైతు కొడుకు పాఠ్యపుస్తకంలో "కోర్టులువి" అని చదివితే ఆ వ్యవస్థ పట్ల గౌరవం పెరుగుతుందా? లేక ఆ చదువు పట్ల అసహ్యం కలుగుతుందా?"పిల్లల లేత మనసులపై చెడు ప్రభావం పడుతుంది" అనే వాదన ఎప్పుడూ పాలకవర్గాలకు ఒక సాకు మాత్రమే. నిజానికి వారికి భయం కనిపించే పిల్లలు నిజాలు తెలుసుకుని పెరిగితే, రేపు పౌరులుగా మారినప్పుడు వారు ఈ కుళ్ళిన వ్యవస్థను ప్రశ్నిస్తారేమో.న్యాయవ్యవస్థ తనను తాను గౌరవించుకోవాలంటే, తన లోపాలను ఎత్తిచూపిన పుస్తకాలను నిషేధించడం కాదు; ఆ లోపాలను సరిదిద్దుకుని, సామాన్యుడికి నిజమైన న్యాయం అందించడం ద్వారా ఆ గౌరవాన్ని సంపాదించుకోవాలి."జుడిషియరీ ఈజ్ బ్లీడింగ్" అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. నిజమే, న్యాయవ్యవస్థ రక్తమోడుతోంది. కానీ అది ఒక పాఠ్యపుస్తకం వల్ల కాదు. పేదలకు న్యాయం అందక, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న విచారణ ఖైదీల నిస్సహాయత వల్ల, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడలేక రాజీపడుతున్న తీర్పుల వల్ల, కొలీజియం వ్యవస్థలోని పారదర్శకత లేమి వల్ల– న్యాయవ్యవస్థ రక్తమోడుతోంది.ఆ గాయానికి మందు వేయకుండా, అద్దంలో ఆ గాయం కనిపించిందని అద్దాన్ని పగులగొట్టడం అవివేకం కాదు, అత్యంత అప్రజాస్వామికం కూడా. ఈ దేశంలో పుస్తకాలను నిషేధించే సంస్కృతిని న్యాయస్థానమే ప్రోత్సహించడం– రేపటి చీకటి రోజులకు సంకేతం.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
ఫిబ్రవరి । శనివారం । 28 । 2026



# బాబా వేషంలో కామాంధుడు.. బాలికతో అసభ్య ప్రవర్తన, పోక్సో కేసు నమోదు

**కర్ణాటకలో ఓ మఠాధిపతి దారుణం**
**ఏడేళ్ల బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన మల్లికార్జున ముత్య**
**లైకుల కోసం వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టిన తల్లిదండ్రులు**
**నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు,**
**ప్రస్తుతం పరారీలో బాబా**
**బాలల హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి చర్యలు**

**మన దునియా,కర్ణాటక యాద్గిర్ జిల్లా:ఫిబ్రవరి 27**

కర్ణాటకలోని యాద్గిర్ జిల్లాలో ఓ మఠాధిపతి దారుణానికి ఒడిగట్టాడు. ఏడేళ్ల బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితుడిని షహాపుర్ తాలూకాలోని మహల్ రోజా మఠానికి చెందిన మల్లికార్జున ముత్యగా గుర్తించారు.మహారాష్ట్రలోని సోలాపూర్‌కు చెందిన ఓ కుటుంబం తమ బంధువు పుట్టినరోజు వేడుకల కోసం ఈ మఠానికి వచ్చింది. ఈ క్రమంలో పీఠాధిపతి అయిన మల్లికార్జున ముత్య ఆ కుటుంబంలోని ఏడేళ్ల చిన్నారిని ఒడిలో కూర్చోబెట్టుకుని అసభ్యంగా ముద్దులు పెట్టాడు. అయితే, ఈ దారుణాన్ని అడ్డుకోవాల్సిన తల్లిదండ్రులు.. బాబా ఆశీస్సులు ఇస్తున్నాడని భావించి, ఆ దృశ్యాలను తమ ఫోన్‌లో వీడియో తీశారు. సోషల్ మీడియాలో లైకుల కోసం ఆ వీడియోను అప్‌లోడ్ చేయడంతో ఈ అకృత్యం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియోపై కర్ణాటక రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సుమోటోగా స్పందించి విచారణకు ఆదేశించింది. పోలీసుల విచారణ అనంతరం గోగి పోలీస్ స్టేషన్‌లో నిందితుడైన మల్లికార్జున ముత్యపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కేసు నమోదైన విషయం తెలియగానే నిందితుడు మఠం నుంచి పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం బాధితురాలైన చిన్నారికి అధికారులు కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నారు. భక్తి పేరుతో జరుగుతున్న ఇలాంటి చర్యలు, చిన్నారుల పట్ల తల్లిదండ్రుల అవగాహన లోపంపై ఈ ఘటన తీవ్ర చర్చకు దారితీసింది.



# బాల బాలికలకు రక్షణగా షీ టీమ్స్







**మన దునియా,మహదేవపూర్: ఫిబ్రవరి 27**

అపరిచిత వ్యక్తులు తారాసబడితే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి జడ్పీహెచ్ఎస్ బాలికలు హైస్కూల్ మహదేవపూర్ నందు షీ టీం అవగాహన కార్యక్రమం.భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు, మహాదేవపూర్ పిఎస్ పరిధిలోని జడ్.పి.ఎస్.ఎస్ బాలికలు హైస్కూల్ లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్పై ఫజల్ ఖాన్ విద్యార్థినిలతో మాట్లాడుతూ విద్యార్థినీలు చదువు మీద దృష్టి పెట్టాలి,చెడు ఆలోచనలకు తావివ్వకూడదు.అపరిచితుల ఫోన్ కాల్స్ వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు.విద్యార్థులు సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలి. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు,అలాగే ఆడ పిల్లలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు: షీ టీం వాట్సాప్ నెంబర్ 8712658162 అత్యవసర నెంబర్ టోల్ ఫ్రీ : 100/112 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930 సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, బాలల రక్షణ చట్టాలు గురించి కూడా వివరించారు. ఆకతాయిలు నుంచి అమ్మాయిలు గౌరవంగా ఉండాలని, సమాజంలో బాధ్యతగా ఉంటూ నడవడికలో మార్పు తెచ్చుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహదేవ్పూర్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ బాలికలు స్కూల్ అధ్యాపక సిబ్బంది 100 మంది విద్యార్థిని విద్యార్థులు, షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ శ్రీనివాస్, రజినీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో పనిచేయండి

**నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి**
**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ తదితర కౌన్సిలర్లను సూచన**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరుల సన్మానం**

**మన దునియా,షాద్ నగర్ : ఫిబ్రవరి 27**

ఎన్నికల్లో ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు తదితర పాలకవర్గాలు చిత్తశుద్ధితో పనిచేసే ప్రజల మన్ననలు పొందాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, తదితర కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత రాణించాలని ఆశీర్వదించారు. ఈరోజు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఎమ్మెల్యే శంకర్ అయ్యాడని తాను ఎంపీ అయ్యానని తనలాంటి వారు ఎందరో కాంగ్రెస్ సైనికులు ప్రజాసేవలో తరిస్తున్నారని డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని మల్లురవి సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపరిచి విజయం చేకూర్చాలని దీనిని వమ్ము చేయకుండా ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు మున్సిపాలిటీ పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లతోపాటు కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, రాజు నాయక్, దిలీప్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్ తదితరులను శాలువాలతో ఎంపీ మల్లు రవి సన్మానించారు. మున్సిపాలిటీ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా అందజేసినందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఎంపీ మల్లురవి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బెల్లయ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, జంగ నరసింహా, రవి గుప్తా, జీవి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు..



# ఇసుక అక్రమ రవాణాకు చెక్ పెట్టిన ఎస్సై

**చిన్నమండవ గ్రామంలోఇసుక రవాణా జరగకుండా చెక్ పోస్ట్**
**రెవెన్యూ మరియు పోలీస్ సమన్వయనంతో చెక్ పోస్ట్**
**ప్రభుత్వ ఆదాయాన్ని దుర్వియోగం కాకుండా కట్టడి చేసిన ఎస్సై**
**చింతకాని ఎస్సై కి అభినందనలు తెలుపుతున్న గ్రామస్తులు**

**మన దునియా,చింతకాని,ఫిబ్రవరి 27**






చింతకాని మండలం చిన్నమండలం గ్రామంలో ఇసుక ఆక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరేందర్ హెచ్చరించారు... చిన్నమండవ గ్రామంలో రెవెన్యూ మరియు పోలీస్ సమన్వయంతో మున్నేటిలో ఇసుక రవాణా జరగకుండా జెసిబి సహాయంతో గాడి కోట్టించడం జరిగింది... ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామంలో రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని ఎస్సై తెలిపారు.. ఈ సందర్భంగా ఎస్సై వీరేందర్ మాట్లాడుతూ ఇసుక రవాణా చేసినట్లు తెలిస్తే పిడియాక్ట్ కేసు నమోదు చేస్తామని అన్నారు.. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని అక్రమం జరిగినట్లు తెలిస్తే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని అన్నారు..గ్రామంలో చెక్ పోస్ట్ పెట్టడం పట్ల ప్రభుత్వ ఆదాయాన్ని దుర్వియోగం కాకుండా చేస్తున్నా రెవెన్యూ పోలీస్ సిబ్బందికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో జిపిఓ ఉప్పలయ్య గారు, హెడ్ కానిస్టేబుల్ రాములు గారు , పాల్గొన్నారు..

# మారుమూల పల్లె నుంచి మైదానం వరకు...

**జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికైన గిరిజన యువతి!**

**మన దునియా,మహబూబాబాద్,గంగారం:ఫిబ్రవరి 27**




మహబూబాబాద్/గంగారం,:: అకుంఠిత దీక్ష, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించింది గంగారం మండలంలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన యువతి. గంగారం మండల కేంద్రానికి అత్యంత దూరంలో ఉన్న తిరుమలగండి గ్రామానికి చెందిన తాటి కృష్ణవేణి, తన ప్రతిభతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (HCA) జట్టులో చోటు సంపాదించి, జాతీయ స్థాయి BCCI వన్డే మహిళా టోర్నీకి ఎంపికైంది.

**మంత్రి సీతక్క ప్రోత్సాహం**

కృష్ణవేణి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ఆమెకు వెన్నుదన్నుగా నిలిచారు. మంత్రి ఆదేశాల మేరకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు బుధవారం కృష్ణవేణిని కలిసి ఘనంగా సత్కరించారు. మంత్రి సీతక్క తరపున కృష్ణవేణికి తక్షణ సాయంగా 10,000 రూపాయల నగదును అందజేశారు. భవిష్యత్తులో కృష్ణవేణికి కావాల్సిన అన్ని రకాల సహాయ సహకారాలను మంత్రి అందిస్తారని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జాతీయ స్థాయిలో రాణించి, త్వరలోనే భారత ఇంటర్నేషనల్ క్రికెట్ జట్టులో కూడా చోటు సంపాదించాలని నాయకులు ఆకాంక్షించారు. "అడవిలో వికసించిన ఆణిముత్యంలా కృష్ణవేణి తన ప్రతిభను చాటుకుంది. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని జాడి వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో కోమట్లగూడెం సర్పంచ్ గుంట రామారావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గం సమ్మయ్య, కంగాల శీను, వెంకన్న, మోహన్ రావు, అశోక్, సురేష్, బాలకృష్ణ, పల్లె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిలోల బంగారం పదినెలల కష్టం.. విరోష్ పెళ్లి నగల స్పెషాలిటీ ఇదే

**మన దునియా,ఉదయ్‌పూర్: ఫిబ్రవరి 27**



పాన్ ఇండియా స్టార్స్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పెళ్లి నిన్న (గురువారం) ఉదయ్‌పూర్‌లో అత్యంత ఘనంగా జరిగింది. ఉదయం 10.10 గంటలకు మూడు ముళ్ల బంధంతో ఇద్దరూ ఒక్కటయ్యారు. ఉదయ్‌పూర్‌లోని ఐటీసీ మెమెంటోస్‌లో చాలా తక్కువ మంది కుటుంబసభ్యులు, బంధు మిత్రుల మధ్య ఈ పెళ్లి వేడుక జరిగింది. ఈ పెళ్లిలో విజయ్, రష్మికల జంట ధరించిన పెళ్లి ఆభరణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో జంట ధరించిన ఆభరణాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రష్మిక, విజయ్ ధరించిన పెళ్లి ఆభరణాలను హైదరాబాద్‌కు చెందిన 'శ్రీ జ్యువెలర్స్' తయారు చేసింది. పది నెలల ముందు నుంచే ఆభరణాల తయారీ పనులు మొదలయ్యాయి.ఆభరణాల కోసం కిలోల కొద్దీ బంగారం వాడినట్లు శ్రీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్స్ అభిషేక్ అగర్వాల్, కౌశిక్ కుమార్ తెలిపారు. రష్మిక, విజయ్‌లు ట్రెండ్‌ను ఫాలో అవ్వలేదు. పాత దనాన్ని కోరుకున్నారు. జంట కోరిక మేరకు శ్రీ జ్యువెలర్స్ వధూవరుల పెళ్లి ఆభరణాలను భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా తయారు చేసింది. మరీ ముఖ్యంగా రాజుల కాలం నాటి డిజైన్స్‌లో ఆభరణాలను తయారు చేసింది.రష్మిక మందన్న మొత్తం 11 ఆభరణాలు ధరించింది. మెడ హారాలు, ఝుంకాలు, జడ బిళ్ల, చంపసరలు, మాతా పట్టి, ముక్కుపుడక, హత్‌పూల్, గాజులు, వంకీలు, వడ్డాణం, బాసికం ఆమె ధరించిన వాటిలో ఉన్నాయి. విజయ్ దేవరకొండ ధరించిన వాటిలో మెడ హారాలు, చేతి కడియాలు, వడ్డాణం, పెద్ద పెద్ద కమ్మలు, ఉంగరాలు, బాసికం ఉన్నాయి. ప్రతీ నగపై అద్భుతంగా నగిషీలు చెక్కి ఉన్నాయి..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఖమ్మం జిల్లాలో దారుణం

**మన దునియా,ఖమ్మం జిల్లా: ఫిబ్రవరి 27**



ఖమ్మం జిల్లాలో దారుణం కూతురుతో చనువుగా ఉంటున్న వ్యక్తిని గట్టిగా హెచ్చరించాడు. ఇదే ఆ పెద్దాయన కొంపముంచింది. ఇద్దరు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. కోపంతో రగిలిపోయిన ఆయువకుడు వృద్ధుడని చూడకుండా నిర్దాక్షిణ్యంగా కత్తితో పొడిచి చంపేశాడు. అనంతరం నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ దారుణ ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగు చూసింది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పడమటితండాలో బానోతు సాయి 20 ఏళ్లుగా మెకానిక్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో ఇంటి పక్కనే ఉండే గుగులోతు రామచంద్రు పెద్ద కుమార్తెకు కొన్నేళ్ల క్రితం వివాహమైనా భర్తను వదిలివేసి ఇద్దరు పిల్లలతో కలిసి తండ్రి ఇంట్లో ఉంటోంది.ఆమెతో సాయికి వివాహేతర సంబంధం ఏర్పడింది. రామచంద్రు ఖమ్మం రూరల్ మండలం బారుగూడెంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. తాజాగా పడమటి తండాలో బంధువుల ఇంట్లో ఓ కార్యానికి రామంచంద్రు వచ్చాడు.అక్కడికి సాయి కూడా రావడంతో తన కుమార్తెతో సంబంధంపై నిలదీశాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆగ్రహంతో సాయి కత్తితో రామచంద్రుపై దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు.అనంతరం నిందితుడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. వివాహేతర సంబంధంపై ప్రశ్నించిన రామచంద్రును సాయి హతమార్చడంతో పడమటితండాలో ఉద్రిక్తత నెలకొంది.ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించేదీలేదని ఆయన బంధువులు అడ్డుకున్నారు. అంతేకాక సాయిని చంపి పగ తీర్చుకుంటామని పట్టుబట్టారు.దీంతో ఉద్రిక్తత నెలకొనగా.. భారీగా మోహరించిన పోలీసులు, ఎట్టకేలకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# దాతల సహకారంతో నేస్తం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మన మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 27**



దాతల సహకారంతో నేస్తం సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6000 రూపాయలు ఆర్థిక సహాయం మంగపేట మండల కేంద్రంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలలో మంచి మన్ననాలు పొందుతున్న నేస్తం సేవా ట్రస్ట్ శుక్రవారం రోజున ఏటురునాగారం మండలంలోని మానసపల్లి గ్రామానికి చెందిన కారం కంటి విష్ణు అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు విరిగడంతో వారి కుటుంబం నిరుపేదరికంలో ఉండటంవల్ల నేస్తం సేవా ట్రస్ట్ చైర్మన్ అమీర్ ను చికిత్స కోసం ఆర్థిక అందించమని సహాయం అడగగా నేస్తం సేవ ట్రస్ట్ చైర్మన్ అమిర్ దాతల సహకారంతో 6000 రూపాయలు కారం కంటి విష్ణుకు అందించారు, తదుపరి అమీర్ మాట్లాడుతూ మా ట్రస్టు ద్వారా రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహకారం అందించిన దాతల గొప్ప మనసుకి ధన్యవాదాలు చేస్తున్నానని అన్నారు, నేస్తం సేవ ట్రస్ట్ చేసిన సహాయానికి రోడ్డు ప్రమాద బాధితుడు కారం కంటి విష్ణు వారి కుటుంబ సభ్యులు అమీర్ కృతజ్ఞతలు తెలియజేశారు

# రైల్వే స్టేషన్‌లో మహిళా ఉద్యోగిపై సైకో దాలిడి

**మన దునియా,ఖమ్మం జిల్లా బోనకల్లు:ఫిబ్రవరి 27**

ఖమ్మం జిల్లా బోనకల్లు రైల్వే స్టేషన్‌లో బుధవారం రాత్రి విధుల్లో ఉన్న మహిళా పాయింట్స్ మెన్ మోర్ల నిరోషాపై గుర్తు తెలియని సైకో దాడికి పాల్పడ్డాడు.ఈ ఘటనలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. నిరోషా బుధవారం రాత్రి స్టేషన్‌లో రెండో ప్లాట్ ఫామ్ పై నైట్ డ్యూటీ చేస్తోంది.అక్కడ చీకటిగా ఉండడంతో ఓ దుండగుడు ఆమెపై ఒక్కసారిగా గ్రానైట్ రాయితో దాడి చేశాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో ఆమె అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.విషయం తెలుసుకున్న తోటి సిబ్బంది ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.




# ఆ ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం: సీపీ సజ్జనార్

**మన దునియా,బంజారాహిల్స్: ఫిబ్రవరి 27**



బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా ఈరోజు(శుక్రవారం) నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

**అండర్ పాసుల నిర్మాణం ప్రారంభం: జోయల్ డేవిస్**

హెచ్-సిటిలో భాగంగా ఇవాళ నుంచి కేబీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో జోయల్ డేవిస్ మాట్లాడారు. ఇవాళ(శుక్రవారం) నుంచి ఈ పనులు మొదలయ్యాయని వివరించారు. నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు.పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజరాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు. రెండున్నర నెలలపాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు..

# సభను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు

- **మండలి చైర్మన్ పదవిపై తమకు అపారమైన గౌరవం ఉందన్న మంత్రి అచ్చెన్నాయుడు**
- **తిరుమల లడ్డూ అంశంపై కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధం**
- **ఆరోపణలు కాదు...ఆధారాలతో చర్చకు రండి, ఎన్ని రోజులైనా ప్రభుత్వం రెడీ**
- **సభా గౌరవం కాపాడాలి...అడ్డంకులు వద్దు**
- **వైసీపీ సభ్యుల తీరుపై మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం**

**మన దునియా,అమరావతి,ఫిబ్రవరి 27**



ఏపీ శాసన మండలిలో ఇటీవలి పరిణామాలపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా స్పందించారు. శాసన మండలి చైర్మన్ పదవిపై కూటమి సభ్యులకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, సభ నిర్వహణకు అంతరాయం కలిగించే వైసీపీ సభ్యుల చర్యలను ఖండించారు. కల్తీ నెయ్యి మరియు తిరుమల లడ్డూ అంశాలపై చర్చ విషయంలో మండలిలో గందరగోళం నెలకొనడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. చర్చకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్ష సభ్యులు ఉద్దేశపూర్వకంగా సభను అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. బీఏసీ సమావేశం ఏర్పాటు చేయాలని, ఎన్ని రోజులైనా చర్చకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. సభలో మేము లేనివి మాట్లాడలేదు, ఉన్న విషయాలనే ప్రస్తావిస్తున్నాం. ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇవ్వకపోయినా, బీఏసీలో ఒప్పుకున్న అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. తిరుమల లడ్డూ అంశంపై మార్చి 4, 5, 6, 7 తేదీల్లో ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి తెలిపారు. చర్చ జరిగితే నిజాలు బయటపడతాయనే భయంతోనే ప్రతిపక్షం సభకు అంతరాయం కలిగిస్తోందని మంత్రి విమర్శించారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తి చర్చకు ముందుకు రాకపోవడం ప్రతిపక్ష సభ్యుల అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సభను సజావుగా నడవనీయకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని పేర్కొన్నారు. కూటమి సభ్యులందరూ చర్చకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ఆరోపణలతో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ఫలించవని, వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన అన్నారు.

## కామన్‌పల్లి కాలనీ రోడ్డు సమస్యను పరిష్కరించాలి: ఎస్టీ కమిషన్ సభ్యుడికి వినతి

**మన దునియా ప్రతినిధి శరత్ ఫిబ్రవరి: 27,**

జన్నారం మండలం కామన్‌పల్లి గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు సంబంధించిన రహదారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ, నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎన్ సి ఎస్ టి) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను పెంబి గంగన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు కాలనీ నివాసుల ఇబ్బందులను వివరిస్తూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు.

**ప్రధాన అంశాలు:**

అధ్వానంగా రహదారులు: కామన్‌పల్లి ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గంగన్న ఈ సందర్భంగా వివరించారు.

**ప్రయాణ కష్టాలు:**

వర్షాకాలంలో రోడ్లు బురదమయంగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా పోతోందని, ముఖ్యంగా అత్యవసర సమయాల్లో వాహనాలు రావడానికి కూడా వీలు పడటం లేదని ఆయన కమిషన్ సభ్యుని దృష్టికి తీసుకెళ్లారు.

అధికారుల నిర్లక్ష్యం గతంలో పలుమార్లు స్థానిక అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో, జాతీయ కమిషన్ జోక్యం చేసుకోవాలని కోరారు.

సానుకూల స్పందన:



వినతి పత్రాన్ని స్వీకరించిన జాటోత్ హుస్సేన్ నాయక్ సమస్యపై సానుకూలంగా స్పందించారు. కాలనీ వాసుల కష్టాలను అడిగి తెలుసుకున్న ఆయన, త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం కమిషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ఇది మట్టి దొంగ మర్రి జనార్దన్ రెడ్డి కుట్ర





**కుమ్మెరలో చిన్నారిని చంపడం అవాస్తవం..**
**ఓటమి జీర్ణించుకోలేక బీఆర్ఎస్ ఆడుతున్న డ్రామా..**
**గ్రామ ప్రజలంతా కాంగ్రెస్ వైపే..**
**చిన్నారి మరణాన్ని అడ్డంపెట్టి రాజకీయాలు..**
**బీఆర్ఎస్ కు సంబంధించిన చీడ పురుగులు పన్నాగం**
**మీడియా వాస్తవాలు ప్రచారం చేయాలనీ విజ్ఞప్తి**
**షాద్ నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం..**
**ఎంపీ మల్లురవి తో కలిసి కుమ్మెర గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే..**

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 27**

మట్టి దొంగ మర్రి జనార్దన్ రెడ్డి రాజకీయంగా పూర్తిగా దిగజారారు.. చివరికి కాంగ్రెస్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు చిన్నారి సహజ మరణాన్ని కూడా రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేశారు.. గ్రామస్తుల మధ్య నిలబడి మాట్లాడుతున్నాం.. ఇక్కడ కాంగ్రెస్ నాయకుల తప్పులేదు.. ఇదంతా కేవలం ప్రతిపక్షాల కుట్ర.. అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఇటీవల గణేష్ అనే వ్యక్తికి సంబంధించిన చిన్నారి పాపను కాంగ్రెస్ సర్పంచ్, నాయకులు పొట్టన పెట్టుకున్నారని, కాలితో ఈడ్చి తన్నడం వల్లనే మరణించిందని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ఇతర నాయకులు శుక్రవారం కుమ్మెర గ్రామాన్ని పెద్ద ఎత్తున కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. పలుచోట్లకు వెళ్లి ఈ సంఘటన పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గొడవ జరిగిన మాట వాస్తవమే కానీ.. చిన్నారిని చంపారు అనేది అవాస్తవం అని గ్రామస్తులు వివరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.

మరి ఇంత దిగజారుడా..

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

కాంగ్రెస్ పార్టీని బద్నాం చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు పూనుకుంటే, వాళ్లకు భజన చేస్తూ కొంతమంది కుల సంఘాల నాయకులు రంగంలోకి దిగి అవాకులు చవాకులు పేలుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఆరోపించారు. గ్రామంలో ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఈ సంఘటనపై పోలీసులు వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఓ కుల సంఘపు నాయకుడు శాసిస్తున్నాడని, కేసు గురించి ఏమాత్రం అవగాహన లేకుండా ఇలా మాట్లాడడం, డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలను దూషించడం సరికాదని అన్నారు. చిన్నారి మరణం బాధాకరమైనప్పటికీ అది ఇతర కారణాలవల్ల వచ్చిన మరణమే తప్ప కాంగ్రెస్ నాయకులు ఎవరు ఆ పాపను తన్నలేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు చేసిన గణేష్ గురించి కూడా ఇక్కడ రకరకాలుగా చెప్తున్నారని అన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసి నాయకులను టార్గెట్ చేయడం, పవిత్రమైన మల్లన్న జాతరలో ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేయడం బాధించిందని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక చీడపురుగు ఉన్నట్లే ఈ గ్రామంలో కూడా బీఆర్ఎస్ కు సంబంధించిన చీడ పురుగులు ఉన్నాయని ధ్వజమెత్తారు. ఇక్కడ జరిగింది ఒకటి.. ప్రచారం చేస్తుంది ఒకటి అని అన్నారు. ఇందులో వాస్తవాలు తెలుసుకోవాలని కాంగ్రెస్ నాయకులంతా ఇక్కడికి రావడం జరిగిందని అన్నారు. ఓటమికి గురైన మట్టి దొంగ మర్రి జనార్దన్ రెడ్డి చేసిన కుట్రలోని ఇది భాగమని ఇక్కడికి వచ్చాక అర్థమైంది అన్నారు. ఆ తల్లి చిన్న పిల్లని తీసుకొచ్చేటప్పటికి ఇక్కడ గొడవ అయిపోయిందని, అంతా సర్దుబాటు జరిగిందని పేర్కొన్నారు. మీడియా మిత్రులు కూడా వాస్తవాలు తెలుసుకొని రాయాలని, ఎలాంటి నేరాలను, చెయ్యని తప్పులను సర్పంచ్ కు, గ్రామస్తులకు అంటగట్టడం సరికాదని హితువు పలికారు. ఇక్కడి గ్రామస్తులే వాస్తవాలు ఏమిటో చెప్తుంటే ఇస్తారాజంగా ప్రచారం చేయడం సరికాదని అన్నారు..

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి..!

**జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా**

**మన దునియా,కడప,ఫిబ్రవరి 27**

పారిశ్రామిక వనరులు పుష్కలంగా ఉన్న కడప జిల్లాలో.. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (ఐ×జ్యూజ) సమావేశం జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ డా. నిధి మీనా మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. పరిశ్రమల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా మొత్తం 18 శాఖలకు సంబంధించి 11,033 దరఖాస్తులు అందగా, వాటిలో ఇప్పటి వరకు 10,886 దరఖాస్తులకు అనుమతి ఇవ్వడం జరిగిందని, 10,836 దరఖాస్తులు పరిశీలనలో, 50 పరిశీలనకు సిద్ధంగా ఉన్నాయని, 88 దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించడం జరిగిందన్నారు. 59 దరఖాస్తులు పలు కారణాల వల్ల పెండింగ్ లో ఉంచడం జరిగిందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి పాలసీ ప్రకారం జిల్లాలో మొత్తం రూ. 3,53,98,514 ల మేర నిధుల విడుదలకు అనుమతినివ్వడం జరిగిందన్నారు. ఇందులో ఐడిపి 2023-27 పాలసీ ప్రకారం ఎస్సి కేటగిరి పలు యూనిట్లకు రూ. 1,17,12,829 లు. ఐడిపి 2024-29 పాలసీ ప్రకారం ఎస్సి కేటగిరి పలు యూనిట్లకు రూ. 2,35,99,841 ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐడిపి 2020-23 పాలసీ ప్రకారం ఓబీసీ కేటగిరి క్రింద రూ. 85,844 లు, మేర నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు. అంతకుముందు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జిఎం చాంద్ బాషా సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా.. ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సమావేశంలో సిక్కి డిసి డి. జ్ఞాన ప్రకాష్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ చిన్నారావు, ఎల్డిఎం జనార్దనం, సోషల్ వెల్ఫేర్, డిఆర్డీఏ, మెప్మా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...




## కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు



**మన దునియా,రాజమండ్రి: ఫిబ్రవరి 27**

ఏపీలో 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో నిర్వహించాలని రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘ భేటీలో నిర్ణయించారు. జూన్ 26 నుంచి జులై 7 వరకు 6 జిల్లాల్లో జరిగే ఈ వేడుకలకు సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా. ఈ వేడుకల్లో భాగంగా 369 స్నాన ఘట్టాలు, భక్తుల కోసం టెంట్ సిటీలు, హోమ్ స్టేలు, 434 ఆలయాల మరమ్మతులు వంటి భారీ ఏర్పాట్లు చేయనున్నారు.

# అయిజలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

**డీఎస్పీకి కాలనీవాసుల విన్నపం**



**మన దునియా,అయిజ:ఫిబ్రవరి 27**

అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని తిరిగి వినియోగంలోకి తెచ్చి, అక్కడ పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీవాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం డీఎస్పీ మొగులయ్యని కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణ విస్తరణ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు రక్షణగా ఉండేందుకు ఈ అవుట్ పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీఎస్పీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కోల్‌కతాలో భూకంపం.. బయటకు పరుగు తీసిన ప్రజలు

పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఈరోజు మధ్యాహ్నం రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలలు, అపార్ట్ మెంట్ల నుంచి బయటకు పరుగు తీశారు. నగరంలో భూకంపం సంభవించిందని, ఈ ప్రభావంతో పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని అధికారులు తెలిపారు. కోల్‌కతాలో కొన్ని సెకన్ల పాటు భూప్రకంపనలు వచ్చాయి. భూకంప కేంద్రాన్ని సమీపంలోని బంగ్లాదేశ్‌లో గుర్తించారు. కార్యాలయాలు, అపార్ట్ మెంట్లు, రహదారుల్లోని సీసీ కెమెరాల్లో భూకంపానికి సంబంధించిన వీడియోలు రికార్డయ్యాయి. ఇంట్లో సోఫాలో కూర్చున్నామని, ఆ సమయంలో హఠాత్తుగా ప్రకంపనలు వచ్చాయని, భయంతో ఇంట్లో నుంచి బయటకు పరుగు తీశామని స్వగత అనే స్థానికురాలు తెలిపారు. తమ ఇంట్లోని సోఫా, ఫ్యాన్ కదలడం తాము చూశామని తెలిపారు. టేబుల్ మీద ఉంచిన ఒక సీసా కిందపడిపోయిందని వెల్లడించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలకు తూట్లు

**గిరిజన ప్రాంతంలో గిరిజన చట్టాలు అమలు చేయాలని**

**మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్యడిమాండ్**

**మంగపేట పిబ్రవరి 27: (మన దునియా న్యూస్)**



ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజన చట్టాలకు విరుద్ధంగా పనిచేస్తున్నది ఆదివాసి ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారులు గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని మన్యసీమ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య ఆరోపించారు మంగపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గిరిజన చట్టాలకు విరుద్ధంగా వ్యతిరేకంగా పలు గ్రామాలలో ఎల్ టి ఆర్ 1ఆఫ్59,1ఆఫ్70 పెసా, చట్టాలకు విరుద్ధంగా భూములు క్రయ విక్రయాలు అనుమతి లేని ఇంటి పొజిషన్ సర్టిఫికెట్ లేని అక్రమ భవన నిర్మాణాలు చేపడుతున్నారు రెవెన్యూ పంచాయతీ అధికారులు సోద్యం చూస్తున్నారని మండిపడ్డారు షెడ్యూల్ ప్రాంతంలో 1/59,1/70,పెసా, ఎల్టిఆర్, చట్టాలను పాతరేస్తూ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు గిరిజనేతర్లతో కుమ్మక్కై రాజకీయ అండతో పైసలు పలుకుబడితో ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలను తూట్లు పొడుస్తూ గిరిజన చట్టాలను ఆంక్షలు సైతం అటుకెక్కిస్తూ ఆదివాసులను ఆదివాసి ప్రాంతాలను విచ్చిన్నం చేస్తూ ఏజెన్సీ ప్రాంత సంపదను గిరిజనేతరులకు దోచి పెడుతూ కట్ట పెడుతున్నది గిరిజన ప్రాంత ఎమ్మెల్యేలు ఎంపీలు అని ఆరోపించారు ఏజెన్సీ ప్రాంతంలో ఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ముందుగా ఆదివాసి గిరిజనులకు ఇవ్వాలని అదేవిధంగా అభివృద్ధి పనులు ఆదివాసి గిరిజన గుడెలను గ్రామాలను అభివృద్ధి చేయాలి కానీ ఈ ప్రాంత చట్టాలకు జీవొలకు వ్యతిరేకంగా విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు మొత్తం గిరిజన ప్రాంతాలకు విరుద్ధంగా పనిచేస్తుందని తక్షణమే ఆదివాసులపై ఆదివాసి ప్రాంతాలపై చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసి గుడెలు, గ్రామాలలో అభివృద్ధి పనులు మౌలిక వసతులు కల్పించాలని లేనియెడల ప్రజా ఉద్యమంగా మలిచి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరిస్తూన మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ సం యాదయ్య, మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# మార్చి 1వ మాదిగ అమరవీరుల దినోత్సవ ఘనంగా జరుపాలి

**(MSP)మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ**

**మంగపేట పిబ్రవరి 27: మన దునియా న్యూస్**



ములుగు జిల్లా మంగపేట మండలంలో ఈ రోజు మీ్రా జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ మాట్లాడుతూ మంగపేట మండలంలో ప్రతి గ్రామంలో పల్లెలలో జెండా ఎగరవేయాలి ఏమార్పియస్ ఉద్యమకారులు వర్గీకరణ కోసం ఆసులు బాసిన అమరులు మర్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవం జరుపలని మంగపేట మండల ఉద్యమనాయకులకు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము ఎమ్మార్పియస్ పోరాట ఫలితమే ఈ వర్గీకరణ ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన మాదిగ అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత వీ్రూ ఆద్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ నేడు అమలులోకి వచ్చి దాని ఫలితాలు జాతి పొందుతున్న ఈ సందర్భంలో మన ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు మార్చి 1 వ తేదిన పెద్ద ఎత్తున స్మరించుకుందాం త్యాగాలను ఎలుగెత్తి చాటుదాం అందువల్ల మార్చి 1 న MRPS MSP MSF లతో పాటు అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ,ప్రతి బస్తీలో, ప్రతి వార్డులో, ప్రతి డివిజన్ లో , ప్రతి మండలంలో ,ప్రతి జిల్లా కేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించండి అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించండి పోరాట స్ఫూర్తిని, చేసిన త్యాగాలను జాతికి ,సమాజానికి తెలియజేయండి సామాజిక ఉద్యమ నమస్కారాలతోపద్మశ్రీ మంద కృష్ణ మాదిగ వీ్రూ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ వీ్రూ జాతీయ అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ వీ్రూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ MRPS ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.

# గ్యాస్ సబ్సిడీ ఉత్తముచ్చటేన

- దాదాపు రూ.150-180 కోట్ల నిధులు పెండింగ్
- రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం లబ్ధిదారులకు ఎదురుచూపులు
- ఆలస్యం కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు

**మన దునియా,హైదరాబాద్ డెస్క్: ఫిబ్రవరి 27**

రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారంటీలో రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు స్తంభనలోనా..?

మూడు నెలలుగా , అసలు ఇప్పటివరకు ఒక్కసారి కూడా సబ్సిడీ జమ కాక లబ్ధిదారుల్లో ఆగ్రహం ...

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మహాలక్ష్మి పథకంలో భాగమైన రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలులో తీవ్ర ఆలస్యం చోటుచేసుకోవడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల హామీల్లో కీలకంగా నిలిచిన ఈ పథకం ప్రస్తుతం నిధుల కొరతతో నిలిచిపోయిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గత మూడు నెలలుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర సబ్సిడీ రూ.375 జమ కాకపోవడంతో సుమారు రూ.150180 కోట్ల మేర నిధులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్ ధర రూ.915 ఉండగా, వినియోగదారులు పూర్తి మొత్తాన్ని చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రూ.375 మరియు కేంద్ర రాయితీ రూ.40 జమ చేయాల్సి ఉంటుంది. కానీ రాష్ట్ర సబ్సిడీ నిలిచిపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 1.20 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 39.57 లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించబడ్డారు. ఏడాదికి రెండు కోట్లకు పైగా సిలిండర్లకు సబ్సిడీ ఇవ్వాల్సి ఉంటుందని అంచనా. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.855.22 కోట్లు కేటాయించినప్పటికీ, నెలకు సుమారు రూ.80 కోట్లు విడుదల కావాల్సిన చోట వరుసగా మూడు నెలలుగా నిధులు జమ కాలేదని తెలుస్తోంది.

రాజకీయ ఆరోపణలు ప్రతిపక్షాల విమర్శలు

ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. “ఎన్నికల ముందు హామీలు, ఎన్నికల తర్వాత మౌనం” అంటూ విమర్శలు చేస్తున్నారు.




పథకాన్ని ప్రచార ప్రయోజనాల కోసం ఉపయోగించుకుని, అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదా? లేక ప్రాధాన్యతల మార్పు జరిగిందా? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.మరోవైపు, అధికార పార్టీ నేతలు మాత్రం సాంకేతిక కారణాలతో కొంత ఆలస్యం జరిగిందని, త్వరలోనే పెండింగ్ సబ్సిడీ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని స్పష్టం చేస్తున్నారు. పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయబోమని హామీ ఇస్తున్నారు.

లబ్ధిదారుల ఆవేదన

“రూ.500కే సిలిండర్” అనే నమ్మకంతో కుటుంబ బడ్జెట్ ప్లాన్ చేసుకున్నామని, కానీ ఇప్పుడు పూర్తి ధర చెల్లించాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఆలస్యం తీవ్ర ప్రభావం చూపుతోందని చెబుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ సబ్సిడీని విడుదల చేయాలని, పథకం అమలులో పారదర్శకత చూపించాలని ప్రజలు కోరుతున్నారు. రానున్న రోజుల్లో ఈ అంశం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# బిడ్డా మమ్మల్ని క్షమించు...నీకు న్యాయం చేయలేకపోయాం: అయేషా మీరా తండ్రి ఇక్బాల్ కన్నీరుమున్నీరు

**మన దునియా,ఆంధ్రప్రదేశ్: ఫిబ్రవరి 27**

మా కుమార్తె హత్య జరిగి 18 ఏళ్లు అయ్యింది. మాకు న్యాయం చేయండి అని పోరాటం చేస్తున్నాం. కానీ ఇప్పటికీ మా పోరాటానికి న్యాయం జరగలేదు‘అని అయేషా మీరా తండ్రి ఇక్బాల్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలి ఖబరిస్తాన్‌లో అయేషా మీరా తుది అంత్యక్రియలు జరిగాయి. ముస్లింమత ఆచారాల ప్రకారం ఆయేషా అవశేషాలను కుటుంబ సభ్యులు, మతపెద్దలు ఖననం చేశారు. అయేషా మీరా అవశేషాల ఖననం అనంతరం ఇక్బాల్ మీడియా వద్ద తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అందరూ అయేషా మీరా కేసు ఇక్కడితో ముగిసింది అని అంటున్నారని... అసలు న్యాయం జరగకుండా కేసు ఎలా ముగుస్తుంది? అని ఇక్బాల్ ప్రశ్నించారు. మా కుమార్తె విషయంలో సీబీఐ, సిట్ అన్యాయం చేశాయి అని ఇక్బాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

ఆడ బిడ్డకు ఇలా జరగకుండా ఉండాలనే మా పోరాటం: ఇక్బాల్

అయేషా మీరా హత్య కేసులో పోలీసు అధికారులు సాక్ష్యాలను తొక్కిపెట్టి అన్యాయం చేశారు అని మృతురాలి తండ్రి ఇక్బాల్ ఆరోపించారు. నా బిడ్డను భగవంతుడు ఏ రూపంలో ఇస్తాడో తెలియదు కానీ మరో ఆడ బిడ్డకు ఇలా జరగకుండా ఉండాలనే మా పోరాటం అని అన్నారు. అయేషా కేసులో నిందితులే సాక్షులు...ఆ రోజు హాస్టల్‌లో ఉన్న వార్డెన్, రూమ్‌లో ఉన్న తోటి విద్యార్థులను విచారించాలి అని డిమాండ్ చేశారు. వాళ్ళను విచారిస్తే అన్ని నిజాలు బయటకు వస్తాయి అని ఇక్బాల్ సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు న్యాయం చేయాలి... ఆనాడు ప్రతిపక్షంలో ఉండి మాట ఇచ్చారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. మైనార్టీలకు న్యాయ చేయండి‘అని ఇక్బాల్ కోరారు. ‘అయేషా కేసులో హైకోర్టు జడ్జి చేత జ్యుడీషియల్ విచారణ చేయించండి అని విజ్ఞప్తి చేశారు.‘ఆనాడు కేసుతో సంబంధం ఉన్న అధికారులు అందరినీ విచారణ చేయండి. ఆరోజు రాత్రి 11 గంటల నుంచి ఉదయం 4 గంటల మధ్య ఎం జరిగిందో హాస్టల్ వార్డెన్, రూమ్ మేట్స్‌కే తెలుసు. డిసెంబర్ 27 ను ఆయేషా సంస్మరణ దినంగా ప్రకటించాలి.. మరో ఆడబిడ్డకు ఇలా జరగకుండా ట్రస్ట్ ఏర్పాటు చేయాలి‘ అని ఇక్బాల్ కోరారు.

బిడ్డా మమ్మల్ని క్షమించు

ఇకపోతే అయేషా మీరా అవశేషాలను (అస్థికలు) కోర్టు ఆదేశాల మేరకు వారి తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు శుక్రవారం అప్పగించారు. ఈ సందర్భంగా అయేషా తల్లిదండ్రులు శంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషాలు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. బిడ్డా మమ్మల్ని క్షమించు, నీకు న్యాయం చేయలేకపోయాం అంటూ జడ్జి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. 18 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా తమకు సీబీఐ, న్యాయ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థలో ఏదీ న్యాయం చేయలేదంటూ జడ్జి ముందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇంత అన్యాయం ఎక్కడా జరగలేదని ఇక్బాల్ బోరున విలపించారు.బాధితులను నిందితులుగా నిందితులను సాక్షులుగా ఈ వ్యవస్థలు చేశారు. బిడ్డా మమ్మల్ని క్షమించు అంటూ వారు బోరున విలపించడంతో కోర్టులోని పలువురు మహిళా లాయర్లు కన్నీటి పర్యాంతమయ్యారు.

అంబేద్కర్ విగ్రహానికి నమస్కరిస్తూ రాజ్యాంగం రాశావు

అయేషా మీరా అస్థికలు అందుకున్న ఆమె తల్లిదండ్రులు, ప్రజా సంఘాల నేతలు కోర్టు ప్రాంగణం నుంచి ర్యాలీగా తెనాలి వెళ్లేందుకు బయలుదేరారు. అయితే పోలీసులు వారిని అడ్డుకున్నారు. ర్యాలీకి అనుమతి లేదని...నేరుగా తెనాలి తీసుకెళ్లాలని పోలీసులు రిక్వెస్ట్ చేశారు. దీంతో కోర్టు వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అయేషా మీరా అస్థికలతో ఆమె తల్లిదండ్రులు, అడ్వకేట్‌లు, మానవతావాదులు ర్యాలీ తీశారు. అయేషా మీరా ఆత్మకు శాంతి కలగాలని, నేరస్థులను శిక్షించాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూస్తూ అయేషా తల్లి ఉద్రేకాన్ని ఆపుకోలేకపోయారు. అంబేద్కర్ విగ్రహనికి నమస్కరిస్తూ రాజ్యాంగం రాశావు... కానీ మాకు న్యాయం జరుగలేదని అంబేద్కర్ విగ్రహం ముందు అయేషామీరా తల్లి శంషాద్ బేగం కన్నీరు పెట్టుకున్నారు. అనంతరం కోర్టు ఆదేశాలతో ప్రత్యేక భద్రత నడుమ అంబులెన్సులో అయేషా మీరా అవశేషాలను తెనాలికి తరలించారు. తెనాలిలోని స్మశాన వాటికలో వారి మతాచారం ప్రకారం అయేషా మీరా అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చూడాలని అధికారులను కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఫిబ్రవరి । శనివారం । 28 । 2026


# ఉత్కంఠ పోరులో కంగుతిన్న న్యూజిలాండ్.. పాకిస్థాన్ సెమీస్ ఆశలు సజీవం..!



సెమీస్ బెర్తు దక్కాలంటే గెలవక తప్పని మ్యాచ్‌లో న్యూజిలాండ్‌కు గుండెకోతే మిగిలింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌ను విల్ జాక్స్(32 నాటౌట్) రెహాన్ అహ్మద్(19 నాటౌట్)లు సంచలన ఆటతో ఇంగ్లండ్ వైపు తిప్పారు. ప్రధాన బ్యాటర్లను ఔట్ చేసి గెలుపుపై ధీమాతో ఉన్న కివీస్‌కు షాకిస్తూ ఈ ద్వయం.. రెండు ఓవర్లలోనే 38 రన్స్ రాబట్టి బ్లాక్ క్యాప్స్ సెమీస్ చేరకుండా అడ్డుపడ్డారు. తద్వారా పాకిస్థాన్‌కు కూడా తలుపులు తెరిచే ఉన్నాయి.పొట్టి ప్రపంచకప్ నాకౌట్ దశను ఇంగ్లండ్ అజేయంగా ముగించింది. శ్రీలంక, పాకిస్థాన్‌ను చిత్తు చేసి సెమీస్ బెర్తు పట్టేసిన ఇంగ్లండ్ చివరి మ్యాచ్‌లోనూ న్యూజిలాండ్‌కు పంచ్ ఇచ్చింది. ప్రేమదాస మైదానంలో ఉత్కంఠ రేపిన పోరులో హ్యారీ బ్రూక్ సేన జయభేరి మోగించింది. గ్లెన్ ఫిలిప్స్ వేసిన 18వ ఓవర్లో విల్ జాక్స్(32 నాటౌట్), రెహాన్ అహ్మద్(19 నాటౌట్)లు 22 రన్స్ రాబట్టి మ్యాచ్‌ను కివీస్ నుంచి లాగేసుకున్నారు. 4 వికెట్ల తేడాతో గెలుపొందిన ఇంగ్లండ్ గ్రూప్ బీలో రెండో సెమీస్ బెర్తు రేసును ఆసక్తికరంగా మార్చేసింది.కివీస్ నిర్దేశించిన 160 పరుగుల ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు ఫిల్ సాల్ట్(2), జోస్ బట్లర్(0)లు విఫలమయ్యారు. జాకబ్ బెథెల్(21) జతగా హ్యారీ బ్రూక్(26) దూకుడు పెంచగా.. పవర్ ప్లేలో 47 రన్స్.. వచ్చాయి. శాంట్నర్ కట్టడి చేస్తుండడంతో గ్లెన్ ఫిలిప్స్ ఓవర్లో పెద్ద షాట్‌కు యత్నించిన బ్రూక్ బౌండరీ లైన్‌వద్ద డారిల్ మిచెల్ చేతికి దొరికాడు. కాసేపటికే రచిన్ రవీంద్ర ఓవర్లో బెథెల్ డీప్ మిడ్ వికెట్ దిశలో కొట్టిన బంతిని ఫిలిప్స్ గాల్లోకి డైవ్ చేస్తూ అందకున్నాడు. దాంతో.. 58 వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది ఇంగ్లండ్. ఐదో వికెట్‌కు కీలక భాగస్వామ్యంలో ఇంగ్లండ్‌ను గెలుప దిశగా నడిపిస్తున్న టామ్ బ్యాంటన్(39), సామ్ కరన్(24)ల జోడీని రచిన్ విడదీశాడు. సామ్ కరన్ నేరుగా ఫిలిప్స్ చేతుల్లోకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగడంతో 42 రన్స్ భాగస్వామ్యానికి తెరపడింది.

ఒకే ఓవర్లో 22

భారీ షాట్లు ఆడుతున్న అతడిని చాప్‌మన్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. కానీ, ఫిలిప్స్‌కు షాకిస్తూ రెహాన్ అహ్మద్(19 నాటౌట్) స్ట్రెయిట్‌గా భారీ సిక్సర్ బాదగా నాలుగో బంతిని అమాంతం స్టాండ్స్‌లోకి పంపిన విల్ జాక్స్(32 నాటౌట్).. ఐదో బంతినీ బౌండరీకి తరలించాడు.చివరి బంతికి ఫోర్ రాగా.. సమీకరణం 12 బంతుల్లో 21 రన్స్‌గా మారింది. శాంట్నర్ ఓవర్లో రెహాన్ సిక్సర్‌తో చివరి ఓవర్లో 5 పరుగులు అవసరమయ్యాయి. హెన్రీ సంధించిన మూడో బంతి వికెట్ కీపర్ చేతులకు దొరక్కుండా బౌండరీకి వెల్లడంతో 4 వికెట్లతో ఇంగ్లండ్ గెలుపొందింది.

రాణించిన ఫిలిప్స్, సీఫర్ట్

సెమీస్‌పై గురి పెట్టిన న్యూజిలాండ్ శుభారంభం లభించినా భారీ స్కోర్ చేయలేకపోయింది. పవర్ ప్లేలోనే దంచేసి 56 రన్స్ పిండుకున్న ఓపెనర్లు టిమ్ సీఫర్ట్(35), ఫిన్ అలెన్(29) ఔటయ్యాక.. మిడిలార్డర్‌ను ఇంగ్లండ్ స్పిన్నర్లు చుట్టేశారు. ఆదిల్ రషీద్(2-28), విల్ జాక్స్(2-23) తిప్పేయగా.. కివీస్ హిట్టర్లు తోకముడిచారు. సారథి మిచెల్ శాంట్నర్(9 నాటౌట్) చివరి బంతిని స్టాండ్స్‌లోకి పంపడంతో కివీస్ జట్టు ఇంగ్లండ్‌కు 160 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.

# రేసు రసవత్తరం.. న్యూజిలాండ్‌కు షాకిచ్చిన ఇంగ్లండ్

### ఉత్కంఠ పోరులో కివీస్ ఓటమి పోటీలోనే పాక్!

కొలంబో: టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్-1 మాదిరిగానే గ్రూప్-2లోనూ సెమీస్ రేసు రసవత్తరంగా మారింది. ఇంగ్లండ్‌తో కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌కు అనూహ్య షాక్ తగిలింది. అభిమానులను అలరించిన మరో 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో ఇంగ్లండ్‌దే పైచేయి అయింది. బ్రూక్ సేన.. 4 వికెట్ల తేడాతో కివీస్‌ను చిత్తు చేసి సెమీస్ రేసును ఉత్కంఠగా మార్చింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 160 పరుగుల ఛేదనను ఆ జట్టు 19.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. టామ్ బ్యాంటన్ (24 బంతుల్లో 33, 3 ఫోర్లు, 1 సిక్స్), 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' విల్ జాక్స్ (18 బంతుల్లో 32 నాటౌట్, 4 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్.. ఇంగ్లిష్ బౌలర్లు కట్టడి చేయడంతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 159 రన్స్ చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (28 బంతుల్లో 39, 4 ఫోర్లు, 1 సిక్స్), టిమ్ సీఫర్ట్ (25 బంతుల్లో 35, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు.

లోయరార్డర్ మెరుపులతో..

ఛేదనలో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కూడా తడబాటుకు గురైంది. హెన్రీ తొలి ఓవర్లోనే సాల్ట్ (2)ను బోల్తా కొట్టించగా ఫెర్గూసన్.. ఫామ్‌లో లేని బట్లర్‌ను డకౌట్ చేశాడు. ఈ క్రమంలో గత మ్యాచ్ శతక హీరో కెప్టెన్ హ్యారీ బ్రూక్ (24 బంతుల్లో 26, 3 ఫోర్లు, 1 సిక్స్) కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. బెతెల్ (16 బంతుల్లో 21, 4 ఫోర్లు)తో కలిసి మూడో వికెట్‌కు 48 రన్స్ జతచేశాడు. అయితే 8వ ఓవర్లో బౌలింగ్‌కు వచ్చిన ఫిలిప్స్.. బ్రూక్‌ను వెనక్కి పంపగా రచిన్ ఓవర్లో బెతెల్ పెవిలియన్ చేరాడు.కానీ కరన్, బ్యాంటన్ ఇంగ్లండ్‌ను ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు ఈ జోడీ 42 రన్స్ జోడించి ఆ జట్టును పోటీలోకి తెచ్చింది. కానీ డ్రింక్స్ విరామం తర్వాత రచిన్ వరుస ఓవర్లలో కరన్, బ్యాంటన్‌నూ ఔట్ చేసినా కివీస్‌కు ఆ ఆనందం ఎక్కువసేపు దక్కలేదు. ఫిలిప్స్ ఓవర్లో జాక్స్.. 6, 4, 4తో 22 రన్స్ రాబట్టడంతో మ్యాచ్ ఇంగ్లండ్ వైపు మళ్లింది. ఆఖరి రెండు ఓవర్లలో ఆ జట్టు విజయానికి 21 పరుగులు అవసరమవగా శాంట్నర్ 19వ ఓవర్లోనూ 16 రన్స్ వచ్చాయి. చివరి ఓవర్లో జాక్స్ బౌండరీ కొట్టి లాంఛనాన్ని పూర్తిచేశాడు.

పాక్ పోటీలోనే..

కివీస్ ఓటమితో గ్రూప్-2లో సెమీస్ రేసు ఉత్కంఠగా మారింది. గ్రూప్-2లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన ఇంగ్లండ్ 6 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా న్యూజిలాండ్ మూడింట్లో ఒకటి గెలిచి ఒకటి వర్షం కారణంగా రద్దవడంతో 3 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇంగ్లండ్ గెలవడంతో పాక్ సెమీస్ ఆశలు సజీవమయ్యాయి. శనివారం ఆ జట్టు.. పల్లెకెలెలో శ్రీలంకతో ఆడనున్న మ్యాచ్ ఫలితంతో సెమీస్ బెర్తు తేలనుంది.లంకను పాక్.. భారీ తేడాతో ఓడించి, ఆ జట్టు కివీస్ (+1.390) కంటే మెరుగైన రన్‌రేట్ (-0.461)ను సాధిస్తే అప్పుడు పాకిస్థాన్ సెమీస్‌కు అర్హత సాధిస్తుంది. లంక గెలిస్తే కివీస్‌కు లైన్ క్లియర్ అవుతుంది. వర్షం కారణంగా మ్యాచ్ రైద్దైతే మాత్రం పాక్ తట్టాబుట్టా సర్దుకోవడమే!



# తండ్రికి కన్నీటి వీడ్కోలు.. పాడె మోసిన రింకూ సింగ్.. వీడియో..!



టీ20 ప్రపంచకప్ మధ్యలోనే చేదు వార్తను విన్న భారత క్రికెటర్ రింకూ సింగ్(Rinku Singh) తన తండ్రికి కన్నీటి వీడ్కోలు పలికాడు. క్యాన్సర్‌తో పోరాడి కన్నుమూసిన తండ్రి ఖంచంద్ సింగ్ అంత్యక్రియల్లో రింకూ పాల్గొన్నాడు. తనను క్రికెటర్‌గా చూసేందుకు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చిన నాన్నను ఇంకొన్నాళ్లు బతికించుకోలేక పోయాననే బాధతో అతడు కుమిలిపోయాడు. పాడె మోస్తూ తండ్రి తమకోసం పడిన బాధల్ని.. గుర్తు చేసుకున్న భారత స్టార్ మౌనంగా రోదించాడు.పొట్టి ప్రపంచకప్ సమయంలో భారత ఆటగాడు రింకూ సింగ్ ఇంట్లో విషాదం నెలకొంది. గత కొంతకాలంగా కాలేయం క్యాన్సర్‌తో బాధ పడుతున్న అతడి తండ్రి ఖంచంద్ సింగ్ మరణించాడు. సూపర్ 8లో జింబాబ్వేతో కీలకమైన మ్యాచ్‌కు ముందే ఆయన ఆరోగ్యం విషమించింది. గ్రేటర్ నోయిడాలోని యథార్థ్ ఆస్పత్రిలో ఆయనను చేర్పించారనే విషయం తెలిసిన రింకూ.. అత్యవసరంగా జట్టును వీడాడు. ఆరోగ్యం కాస్త మెరుగ్గా అనిపించిండంతో అతడు గురువారం మళ్లీ స్క్వాడ్‌తో కలిశాడు.అయితే.. జింబాబ్వేపై 72 వికెట్ల విజయంతో సెమీస్ ఆశలు నిలిచిన సంతోషంలో ఉండగానే తండ్రి మరణ వార్త రింకూ చెవిన పడింది. దాంతో.. చెపాక్ నుంచి హుటాహుటిన అలీగఢ్ వెళ్లిన రింకూ.. శుక్రవారం తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నాడు. రింకూ సింగ్ తండ్రి మృతిపట్ల భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ.. క్రికెటర్లు శిఖర్ ధావన్, ఇర్ఫాన్ పఠాన్‌లు సంతాపం తెలిపారు. ఈ పరిస్థితుల్లో సెమీస్ లక్ష్యంగా భారత జట్టు మార్చి 1న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌తో తలపడనుంది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌కు ఈ చిచ్చరపిడుగు అందుబాటులో ఉంటాడా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

# మార్చి 28 నుంచి ఐపీఎల్!

ముంబై: క్రికెట్ అభిమానులకు శుభవార్త! టీ20 ప్రపంచకప్ టోర్నీతో ఎంజాయ్ చేస్తున్న అభిమానులను మండు వేసవిలో మజా అందించేందుకు ఐపీఎల్ రాబోతున్నది. మార్చి 28 నుంచి ఐపీఎల్ 19వ సీజన్ మొదలయ్యే అవకాశముంది. వాస్తవానికి మార్చి 26 నుంచే మొదలుకావాల్సి ఉన్నా..పశ్చిమబెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ రెండు రోజులు ఆలస్యంగా లీగ్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది.దీనికి తోడు ఈ మూడు రాష్ట్రాల్లో ఎన్నికల తేదీలను అనుసరించి ఒకేసారి పూర్తి షెడ్యూల్ కాకుండా రెండు దశల్లో విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు బోర్డు వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లు ఈడెన్‌గార్డెన్స్‌లో సీఎస్‌కే మ్యాచ్‌లు చెన్నైలో, రాజస్థాన్ తమ రెండో వేదికగా గువాహటిని ఎంచుకున్న నేపథ్యంలో షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకునే అవకాశముంది. ఇదిలా ఉంటే బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణపై ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం అనుమతి ఇచ్చినా..రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) హోంగ్రౌండ్‌పై స్పష్టత రావాల్సి ఉంది.



మన దునియా
RNI Number TTITTI/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



## మరో ఇంట్రెస్టింగ్ మల్టీస్టారర్ ప్రకటించిన అనిల్ రావిపూడి... హీరోలు వీరే!


అనిల్ రావిపూడి నుంచి మరో మల్టీస్టారర్ ప్రకటన

హీరోలుగా విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్

2027 సంక్రాంతికి సినిమా విడుదల అని వెల్లడి

తన తొలి హీరో, బ్లాక్‌బస్టర్ హీరోతో సినిమా చేస్తున్నట్లు ట్వీట్

వరుస విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తన తదుపరి చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్ హీరోలుగా ఓ క్రేజీ మల్టీస్టారర్ రాబోతోందని వెల్లడించారు. 2027 సంక్రాంతి పండుగ కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గురువారం సోషల్ మీడియా ద్వారా తెలిపారు. చిరంజీవితో 'మన శంకరవరప్రసాద్ గారు' మూవీ తర్వాత కొంతకాలంగా అనిల్ రావిపూడి తదుపరి చిత్రంలో వెంకటేష్‌తో పాటు మరో హీరో ఎవరనే దానిపై రకరకాల ఊహాగానాలు వినిపించాయి. వాటన్నింటికీ తెరదించుతూ కల్యాణ్ రామ్ పేరును ఖరారు చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరిగాయి. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి ఓ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "నాకు మొదటిసారి 'బొమ్మ' తీసే అవకాశం ఇచ్చిన హీరో కల్యాణ్ రామ్‌తో, నా మొదటి 'వందకోట్ల బొమ్మ' కొట్టిన హీరో వెంకటేష్ గారితో కలిసి 2027 మొదటి పండక్కి మీ ముందుకు వస్తున్నాం" అని పేర్కొన్నారు.



## ప్రధాని మోదీ నుంచి ఆశీస్సులు తీసుకున్న 'విరోష్'

రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో టాలీవుడ్ యాక్టర్లు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. వివాహ బంధంలోకి అడుగుపెట్టడానికి ముందే ఈ జంట ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లూ గోప్యంగా ఉన్న ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను తాజాగా విజయ్ టీమ్ విడుదల చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రధానికి ప్రత్యేక ఆహ్వానం ప్రధాని మోదీని కలిసి ఆశీస్సులు తీసుకోవడంతో పాటు మార్చి 4న హైదరాబాద్ లో జరగనున్న తమ వెడ్డింగ్ రిసెప్షన్ కు ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రధాని నూతన దంపతులకు తన శుభాకాంక్షలు తెలియజేసినట్లు సమాచారం. కాగా, ఉదయ్‌పూర్ లో కేవలం అత్యంత సన్నిహితుల మధ్యే 'విరోష్' పెళ్లి జరగగా, చిత్ర పరిశ్రమ, రాజకీయ మరియు క్రీడా రంగాలకు చెందిన ప్రముఖుల కోసం హైదరాబాద్‌లో భారీ రిసెప్షన్ ప్లాన్ చేశారు. మార్చి 4న జరగబోయే ఈ వేడుకకు దేశవ్యాప్తంగా ఉన్న సినీ దిగ్గజాలు హాజరుకాబోతున్నారు.



## పెళ్లి తర్వాత తొలిసారి.. ఎయిర్‌పోర్ట్‌లో విజయ్–రష్మిక సందడి


వివాహ బంధంతో ఒక్కటైన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న

పెళ్లి మరుసటి రోజే ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షం

ఎరుపు రంగు దుస్తుల్లో మెరిసిన రష్మిక, స్టైలిష్ లుక్‌లో విజయ్

అభిమానులకు అభివాదం చేస్తూ ఫ్లయింగ్ కిస్‌లు ఇచ్చిన కొత్త జంట

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహం తర్వాత తొలిసారిగా కెమెరాల కంటపడ్డారు. పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమై సందడి చేశారు. కొత్త పెళ్లికూతురుగా రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ దేవరకొండ స్టైలిష్ ఇండో–వెస్ట్రన్ దుస్తుల్లో రాజసంగా కనిపించారు. నిన్న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. పెళ్లి వేడుకల అనంతరం మరుసటి రోజే ఈ కొత్త జంట ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. తమ అభిమాన జంటను చూసేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా విజయ్, రష్మిక ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ అభిమానులకు అభివాదం చేశారు. అభిమానుల కేరింతల మధ్య ఫ్లయింగ్ కిస్‌లు ఇస్తూ వారిని ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఈ కొత్త జంటకు సంబంధించిన ఎయిర్‌పోర్ట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## 'ది కేరళ స్టోరీ 2' చిత్రం విడుదలకు మార్గం సుగమం.. స్టే ఎత్తివేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

'ది కేరళ స్టోరీ 2' సినిమా విడుదల కాకుండా కేరళ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను డివిజన్ బెంచ్ ఎత్తివేసింది. దీంతో ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. ఈ చిత్రం విడుదల కాకుండా హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల స్టే ఇచ్చింది. సీబీఎఫ్‌సీ తీరును తప్పుబడుతూ సినిమాను పునఃపరిశీలించాల్సిందిగా ఆదేశించింది. 15 రోజుల పాటు సినిమాపై స్టే విధించింది. సింగిల్ బెంచ్ తీర్పును చిత్ర నిర్మాత కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈరోజు సాయంత్రం వరకు ఇరువర్గాల తరఫున సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ పీవీబాలకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేసింది. 2023లో విడుదలైన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్ 'ది కేరళ స్టోరీ 2' రూపొందింది. దీనికి కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా, విపుల్ అమృత్ లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్త, అదితి బాటియా, ఐశ్వర్య ఓజా ఈ చిత్రంలో నటించారు. నిజ జీవితంలో జరిగిన అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 27న విడుదల చేస్తామని చిత్ర బందం ప్రకటించగా, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో వాయిదా పడింది. ఈరోజు డివిజన్ బెంచ్ తీర్పుతో ఈ సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com